# గురుదక్షిణ

## కోరుకొండ సత్యానంద్

బంధువులందరూ విశాఖపట్నంలో, ఆ చుట్టు ప్రక్కల ఊళ్ళలో ఉన్నారని జాబ్‌లో జాయినైన వెంటనే విశాఖపట్నానికి రిక్వెస్టు ట్రాన్స్‌ఫరు పెట్టుకున్నాను. అప్లై చేసిన సంవత్సరానికి నాకు హైదరాబాదు నుండి వైజాగ్‌కి ట్రాన్స్‌ఫరిచ్చారు.

అక్కడ రీజనల్ ఆఫీస్‌లో వర్క్‌కీ, ఇక్కడ బ్రాంచిలో వర్క్‌కీ చాలా తేడా కన్పించింది. అక్కడంతా కన్సాలిడేటెడ్ వర్క్ ఉండేది నాకు.....ఆ విషయం మా మేనేజరుతో చెప్తే నన్ను బాల సుబ్రహ్మణ్యంగారి దగ్గర వేసారు... అయన సెక్షన్ ఆఫీసర్, చాలా తెలివైనవారు. అతనికి అన్ని సెక్షన్ల వర్కు బాగా తెలుసు... నాకు అర్థమయ్యేలా అన్నీ వివరంగా, ఓపిగ్గా చెప్పేవారు... అతని మాటలు సరదాగా, ప్రవర్తన చలాకీగా వుంటాయి...

రెండు నెలలయ్యాక... "వెల్, వర్క్ బాగా ఇంప్రూవ్ చేసారు, రీజనల్ ఆఫీస్‌లో వర్క్ చేసేవారు బ్రాంచికి వస్తే ఎంత ఎక్స్‌పీరియన్స్ ఉన్న వాళ్ళయినా క్రొత్తగా జాయినైనవాళ్ళ లాగ తడబడక తప్పదు. ముఖ్యంగా ఈ సెక్షన్‌లో వర్కు ఆర్నెల్లు క్రిందా మీదా పడితేగానీ పూర్తిగా రాదు. తెలివైనవారు గాబట్టి, అందులోనూ ఈ బాలూ దగ్గర శిష్యరికం చేసారు కాబట్టి రెండు నెలల్లో ఈ స్థాయికి వచ్చేసారు... ఈ గురువు గారికి దక్షిణ ఏమిచ్చుకుంటారో మరి!" అన్నాడు ఒకసారి.

"ఏం ఇమ్మంటారు?" అని అడుగాను.

"... ..."బాలూగారు నా వైపే కన్నార్పకుండా చూడ్డంతో నేను కాస్త తడబడ్డాను.

"చెప్పండి. ఏమివ్వమంటారు?" అని అడిగాను నెమ్మదిగా.

"చెప్తాను...బాగా ఆలోచించి చెప్తాను మీరేమివ్వాలో, అయితే అడిగాక కాదనగూడదు... అలా ప్రామిస్ చేస్తారా?"

"సారీ! ప్రామిస్ చెయ్యను... మీరడిగాక మీరడిగిందాన్ని బట్టి చెప్తాను." అన్నాను.

"ఓకే!" అని పనిలో పడిపోయారు....

బాలూగారు ఆరోజు మాట్లాడిన మాటలు అదోలా ఉన్నాయి. అంతకు ముందెప్పుడూ కన్పించని భావం స్పష్టంగా కన్పించింది అతని కళ్ళలో, కంఠంలో. అందుకే కాస్త తడబాటు కలిగింది నాకు. "ప్రామిస్ చేస్తారా" అని అన్నప్పుడు ఎందుకో నా మనస్సు రెపరెపలాడింది. చెయ్యనని మొండిగా చెప్పేసాను. అందుకుఆయన ఏమనుకుంటారో అని అనుకున్నాను గానీ ఆ తర్వాత మామూలుగానే మాట్లాడేరు...కానీ నేనే మామూలుగా వుండలేక పోయాను.

బాలూగారి స్టయిల్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన మాటలు, పదాల్ని విరిచి పలికే తీరు, మాట్లాడుతున్నప్పుడు ఫేసియల్ ఎక్స్‌ప్రెషన్స్....చేతుల్ని అటూ ఇటూ త్రిప్పే విధానం చూడముచ్చటగా ఉంటాయి... మనిషి కాస్త గంభీరంగా కనిపించినా, మాట్లాడేతీరు చాలా సౌమ్యంగా, ఆకర్షణీయంగా ఉంటుంది... తెల్లగా, పొడవుగా ఉంటారు... ఎప్పుడూ టక్ చేస్తారు. వయసు ముప్ఫైరెండేళ్ళు ఉండొచ్చు... ఆఫీసులో చాలా కొద్దిమందితో నే క్లోజ్‌గా మూవ్ అవుతాడు. అదీకాక ఈ బ్రాంచి చాలా పెద్దది కావడం వలన ఏ సెక్షన్లోవాళ్ళు ఆ సెక్షను వాళ్ళతో నే తప్ప మిగతా సెక్షన్ వాళ్ళతో మాట్లాడేందుకు పెద్దగా తీరిక దొరకదు ఎవరికీ!

రోజులు గడుస్తున్నకొద్దీ ఎందుకో నా ఆలోచనలు బాలూగారి చుట్టూనే తిరగడం మొదలు పెట్టాయి... అనవసరంగా అలా ఆలోచిస్తున్నానేమో అన్పించేది నాకు... అలా ఆలోచించకుండా ఉందామని ప్రయత్నం చేసినా ఎందుకో ఉండలేకపోయేదాన్ని.

ఆ రోజు...

లంచవర్లో అందరూ కేంటీన్‌కు వెళ్లారు ... బాలూగారూ కూడా వెళ్ళడానికి సిద్ధమవుతున్నారు ...

మా సెక్షన్‌లో నేను తప్ప లేడీస్ ఇంకెవ్వరూ లేరు ... బాలూగారు తప్ప మిగిలిన మగవాళ్ళందరూ నలభైవపడిలో పడినవాళ్ళే! వాళ్ళెప్పుడూ క్యారేజీల్ని కాంటీన్‌కు పట్టుకొని వెళ్తారు... బాలూగారు కాంటీన్‌లో ఏదో టిఫిన్ తినేస్తారు మధ్యాహ్నం పూట... సెక్షన్లో నేనొక్కర్తినే కూర్చుని లంచ్ చేస్తాను.

కేంటీన్‌కు వెళుతున్న బాలూగార్ని .. "కాంటీన్ కా?" అని అడిగాను.

"అవునండి, మామూలే కదా??" అని అన్నారు నవ్వుతూ.

ఆయన అలా అనడంతో నేనడిగింది అసందర్భంగా ఉందనిపించింది.. ఈ రోజు అతన్ని ఆపాలని నా ప్రయత్నం, ఎందుకో మరి నాకలా అన్పించింది అలా అన్నాను.

"ఈ రోజు నేను కూడా టిఫినే పట్టుకొచ్చాను, రండి షేర్ చేసుకుందాం!" అన్నాను...

"ఓ యస్!! అంతకంటే ఇంకేం కావాలి. థాంక్యూ!" అని నా ఎదురు సీట్లోని కుర్చీని లాక్కొని నా ఎదురుగా కూర్చున్నారు.

"ఏం తెచ్చారు?"

"పూరీ ..."

"అచ్చా ... నాకిష్టమయిందే తీసుకొచ్చారు. మరి పూరీ కర్రీ ఉందా??"

"ఉంది ..." అని చెప్పాను నవ్వుతూ ...

"పూరీకి పొటాటో కర్రీ కాంబినేషన్, అది లేకపోతే ఇంక వేస్ట్!"

పూరీ తింటూ "చాలా బాగుంది మిస్ శిల్పా! కర్రీలో ఆనియన్ ఎక్కువగా వేసారు. సరిగ్గా నా టేస్ట్‌కు సరిపోయేలా చేసారు ... ఈ కర్రీ ఎక్కువసేపు ఉంటే పాడైపోతుంది కదా మరి పాడవలేదేమిటి, మీ అమృత హస్తంతో చేసారా?" అని అన్నారు ....

"లేదు ... నేను చేస్తే నాకే తినాలనిపించదు, మా అమ్మ చేస్తుంది." అని చెప్పాను ...

టిఫిను చేయడం పూర్తి అయింది ...

"మీరు ఎంతమంది?" అని అడిగారు బాలూ ...

బాలూ స్వవిషయాన్ని అడుగుదామని ఇందాకటి **నుండీ ప్రయత్నించాను కానీ ఎలా మొదలుపెట్టాలో** తెలియలేదు... ఆయనే అడగడం మొదలు పెట్టారు ... ఎవరితోనైనా ఏదైనా మాట్లాడాలంటే నేను చాలా ప్రిపేర్ అవుతాను ... చివరికి ఏమీ మాట్లాడలేను ... కానీ ఇన్నాళ్ళుగా నా పరిశీలనలో బాలూ గురించి నాకనిపించింది ఏమిటంటే అతను దేనికైనా చాలా ఫ్రీనెస్ ఫీలవుతారు... దేన్నైనా చాలా ఈజీగా మాట్లాడతారు. తడబాటన్నది అసలుండదు...

"అమ్మ తప్ప ... నాకింకెవ్వరూ లేరు ." అని చెప్పాను.

ఆ తర్వాత ఇంకా ... అంటే నా తండ్రి గురించి, మిగిలిన ఫేమిలీ గురించి అడుగుతారేమో అనుకున్నాను గానీ బాలూ ఇంకేమీ అడగలేదు... సాధారణంగా ఎవరైనా ఆ తర్వాత కనీసం రెండు మూడు ప్రశ్నలేస్తారు ఆ విషయం గురించి ... కానీ బాలూ ...

అదే బాలూలోని ప్రత్యేకత ... అతనిది దేన్నీ పెద్దగా పట్టించుకోని మనస్తత్వమేమో అని అన్పించింది ... నేను కూడా అడిగాను అతని గురించి ..

"అక్క ఉంది ... వాళ్ళు రాజమండ్రిలో ఉంటున్నారు ... ఇకపోతే అమ్మ నాతో ఉంటుంది ..."

"మీరింత వరకూ మేరేజ్ చేసుకోలేదెందుకని?" అని అడగాలన్పించింది గానీ ఆ ప్రశ్న అడగడం అంత బాగుండదేమోనని అడగలేదు ...

రాను రాను నా మనసు బాలూ గురించే ఆలోచించడం మొదలుపెట్టింది ... అతనెప్పుడైనా ఆఫీసుకి రాకపోతే నాకేమీ తోచడంలేదు. పైగా ఏదో దిగులుగా ఉంటుంది. అతను ఎవరితో ఏం మాట్లాడినా వాటిని వినాలనే ప్రయత్నం నాకు తెలియకుండానే జరిగిపోతుంది ... అదేమిటో నా మనసు, నా ఆలోచనలు నా కంట్రోలు తప్పిపోతున్నాయి ...

ఈ మధ్య నా లోపల్నుంచి నన్నెవరో ప్రశ్నిస్తున్నట్టు అన్పిస్తుంది.

"శిల్పా ... నువ్వు బాలూగారిని ప్రేమిస్తున్నావు కదూ?"

"...ప్రే...మా ...?"

"అవును!"

"లే ... లేదు. నేనెప్పుడూ అలా అనుకోలేదు . ."

'అనుకుంటే జరిగేది, కలిగేది ప్రేమకాదు .. అనుకోకుండా దానంతట అదే పుట్టేది, పెరిగి గుండెలో నిండిపోయేది ప్రేమ.. అది ఒక మధురమయిన భావన. ఎంత ప్రయత్నించినా ఆపలేని ఉప్పెన!"

"నాకు అలాంటి అభిప్రాయం .. లేదు "

"అవును . నీకు లేదు... నా కంట్రోల్‌లో ఉండే నీ మనసుకు ఉంది... అది నాకు చెప్పింది . . ప్రేమ అన్నది మనస్సుకు సంబంధించినది. దాన్ని అర్థం చేసుకోవడం కాస్త కష్టమవుతుంది ... నీకు తెలియకుండానే నీలో బాలూ మీద ప్రేమ పెరుగుతుంది ... అది ప్రేమ అని నీకు అర్థం కావడంలేదు గానీ నీ మనసు ఎప్పుడో ఆ ప్రేమ భావనా తరంగాలతో ఊయలలూగడం మొదలు పెట్టింది ..."

అలా నా లోపల్నుంచి ఏవో మాటలు, ఎన్నో మాటలు . .

అంటే ... నేను .. బాలూని ... ప్రే . .

నా పెదవులు వణకాయి. నాగుండె బరువుగా తయారయ్యింది. లోపల ఏదో తియ్యని బాధ శరీరంలోని అణువణువూ పులకించిపోతున్నట్లు, నా హృదయ స్పందనకు మరేదో ప్రతిస్పందన కలుగుతున్నట్లు ... ఇలాంటి పరిస్థితి, అనుభూతి నాకెప్పుడూ కలగలేదు ..

అవును .. నీకెప్పుడూ కలగలేదు. ఎందుకంటే నువ్వెప్పుడూ ఎవ్వరినీ ప్రేమించలేదు .. ఇప్పటికైనా అర్థమయ్యిందా నీవు నీకు తెలియకుండానే బాలూని ప్రేమిస్తున్నావని ...? ఇంక బాలూని తెలుసుకో, నిన్ను బాలూని తెలియపరుచుకో!

ఏదో సందేశం ఉపదేశంలా ... నాకంతా అయోమయం అన్పించింది ...

ఒక రోజు అమ్మతో అన్నాను ...

"అమ్మా! ఇంటర్ కాస్ట్ మేరేజ్ మీద నీ అభిప్రాయం ఏమిటి?"

"ఇప్పుడు చాలామంది చేసుకుంటున్నారు కదా, ఎవరిష్టం వాళ్ళది . ." అంది ...

"అమ్మా! ఒకవేళ నేను చేసుకుంటానంటే నువ్వు ఒప్పుకుంటావా అమ్మా!" అని అడిగాను నేను ...

"ఏం, ఎవరయినా పరిచయం అయ్యారా?"

అమ్మ అడిగిన ఆ ప్రశ్నకు నేను కాస్త తడబడ్డాను

"అబ్బే .. లేదు, నీవేమంటావో అని!"

"నేననేది ఏముంది? మంచివాడని నమ్మకం కుదిరితే చేసుకోవచ్చు ... ఈ కులాలు, మతాలు మనం పెట్టుకున్నవేగాని మనుష్యులందరూ ఒక్కటే కదమ్మా? అయితే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.. ఎందుకంటే మంచి ముసుగు కప్పుకొని మోసం మంచివాళ్ళను ప్రేమించినట్టు నటించి వంచిస్తుంది .. అందుకే పెళ్ళయ్యే వరకూ ఆడది అదుపులో ఉండాలి" అంది అమ్మ ..

అలా అడిగేనే గానీ, అడిగిన తర్వాత అమ్మను అలా ఎందుకు అడిగానా అని అన్పించింది .. ఆఖర్న అమ్మ మాటల్లో నిజం వుంది. .. ప్రేమ పేరు చెప్పి ఎంతమంది మోసపోవడంలేదు?

మరి బాలూ .?

ఛ ఛ! బాలూ అలాంటివారు కాదు . వెన్నెల్లా, మంచులా స్వచ్ఛమైన వారాయన .. అతని మాటల్లో, చేతుల్లో నాకెప్పుడూ నకిలీతనం, నిష్కల్మషం కన్పించలేదు ...

"అవును... లేదు! ఆయన అలాంటి వారు కాదు... నువ్వెప్పుడే బాబూ మంచి చెడ్డల గురించి ఆలోచించేస్తున్నావు... మంచిదే. కానీ బాలూ దగ్గర నీ ప్రేమను బయట పెట్టేవా? అతని మనసు తెలుసుకున్నావా?"

". . . . . . . . . . . . . ."

"ముందా పని చెయ్యి.. నీ ప్రేమను బాలూకి తెలియజెయ్యి. బాలూ మనసును అభిప్రాయాన్ని తెలుసుకో. . ప్రేమ అన్నది చాలా విచిత్రమైంది అది మనసుతో ముడిపడి ఉంటుంది . మనసు పూర్తిగా ప్రేమతో తడిసిపోయిన తర్వాత అనుకొనిది ఏది జరిగినా అది ముక్కలైపోతుంది. నువ్వు అంతవరకూ ఆగకు, ఆశలు పెంచుకొని అవి తీరకపోతే కుమిలిపోయే పరిస్థితిక నువ్వు ఎక్కుకోకు! అతనితో చెప్పి అతని నిర్ణయాన్ని తెలుసుకొని దాని ప్రకారం నీ మనసును మలచుకో. "

అలా ఎక్కడ్నుంచో నా గుండెలోకి ఏవో మాటలు ప్రసారమవుతున్నాయి . నన్ను నిర్ణయానికి తీసుకెళ్తున్నాయి.

మర్నాడు ఉదయం బస్టాపులో నిల్చున్న నాకు ఆతృతగా ఉంది... ఆ ఆతృతకు కారణం నేను 'తీసుకున్న నిర్ణయం! ఈ రోజు ఎలాగైనా బాలూతో చెప్పేయాలి, నేను చెప్పింది విని ఆయన ఏమంటారో ..? అందుకే నాలో ఈ ఆతృత ..


ఎలాగైతేనేం లంచవర్‌లో వీలు చూచుకొని బాలూతో నా మనసు విప్పి మాట్లాడగలిగేను నా మాటలు విని ఆయన తమాషాగా నవ్వేరు

"మిస్ శిల్పా, మీకు గుర్తుందా ఒక రోజు గురు దక్షిణగా మీరు నా కివ్వాల్సింది బాగా ఆలోచించి నేనే చెప్తానన్నాను ఇంకా నేను చెప్పామని **అనుకుంటుండగానే, నేనేం చెప్పామను కుంటున్నానో** మీరిప్పుడు అదే చెప్పారు. రియల్లీ బాలూ ఈజ్ వెరిలక్కీ. మనసులో అనుకున్నది కళ్ళముందు జరిగిపోతుంది. ఐయామ్ వెరీ హేపీ శిల్పా!"

బాలూ ముఖంలో చోటుచేసుకున్న ప్రశాంతత, ఆనందం నాకు స్పష్టంగా కన్పిస్తున్నాయి నాలో కూడా ఏదో వింత పులకరింత....నా మనసు గాల్లో తేలిపోతున్నట్లు అదో అందమైన అనుభూతి!

"హల్లో మిస్ శిల్పా!"

ఉలిక్కిపడి చూసాను... ఎదురుగా బాలూ "హోండా" మీద... చుట్టూ చూసాను... నేనింకా బస్టాపులో నే ఉన్నాను.



# గురుదక్షిణ

మోటార్సైకిల్ దిగకుండానే. ఇంజను ఆపకుండానే "చిన్న హెల్ప్ చేస్తారా?" అని అడిగాడు బాలూ....ఏమిటన్నట్టు చూసాను.

"వన్‌వీక్ లీవ్ పెడుతున్నాను. లీవ్ లెటర్ బాస్‌కి యిచ్చేయండి. నిన్న సాయంత్రం నా టేబుల్ కీస్ అక్కడే వదిలేసాను. కాస్త వాటిని మీదగ్గరే ఉంచుకోండి. స్పెసిమెన్ సిగ్నేచర్స్ ఫైల్స్ ఉన్నాయి, జాగ్రత్త" అన్నారు నాకు లీవ్ లెటర్ అందిస్తూ.

"ఊరెళ్తున్నారా?"

"అవునండి. రాజమండ్రి వెళ్తున్నాను. మా బావగారికి బావుండలేదని ఇప్పుడే టెలిగ్రాం వచ్చింది. మీ రీ స్టాప్ దగ్గరే ఎక్కుతారని, మీకిచ్చి వెళ్దాం అని వచ్చాను. బాస్‌కి చెప్పండి మేటర్. వీలైతే ముందే వచ్చేస్తానని చెప్పండి. ఇంక ఇప్పుడు ఆఫీసుకు వచ్చి చెప్పాలన్నా ఆయన పదిన్నర వరకూ రారుగా....మరి వస్తానండీ!" అని ఎక్స్‌లేటర్ రైజ్‌చేసి సత్రున వెళ్ళిపోయారు...

నాలో ఆతృత ఉస్సురంది ఆ విషయం విని.. ఆ తర్వాత మళ్ళీ నేనే అనుకున్నాను. వాళ్ళ బావగారికి ఒంట్లో బాగుండలేదన్న కంగారులో ఆయనుంటే నేనీ విషయం గురించి బాధపడుతున్నానేమిటని...

ఆఫీస్‌కి వెళ్ళాను. బాస్‌కి లీవ్‌లెటర్ ఇచ్చేసి, బాలూ చెప్పినవి చెప్పేసి నా సీటుకి వచ్చేశాను. ఖాళీగా ఉన్న బాలూ సీటును చూస్తుంటే నాకెందుకో దిగులుగా ఉంది. అందరూ వాళ్ళవాళ్ళ సీట్లలో కూర్చుని పని చేసుకుంటున్నారు. చేయడానికి బోలెడంత పని ఉన్నా నాకేమీ మొదలు పెట్టబుద్ధి కాలేదు...

ఏదో ఫైలు ముందువేసుకొని అలాగే కూర్చుండిపోయాను–చాలాసేపు...

అంతలో రంగన్న వచ్చి "అయ్యగారు మిమ్మల్ని రమ్మంటున్నా రమ్మా" అని చెప్పాడు. నెమ్మదిగా లేచి ఛాంబర్‌లోకి వెళ్ళాను.

"మీ గురువుగారు సెలవు కదా, కీస్ మీకు ఇచ్చారా?"

"ఇచ్చారండీ" ఆఫీస్‌లో నే వదిలేసారని చెప్పకుండా ఇచ్చారని చెప్పాను.

"అయితే స్పెసిమన్ సిగ్నేచర్ ఫైల్ నంబర్ టూ తీసుకొస్తారా?"

నే నా ఫైల్‌ను తీసుకొని మరలా ఛాంబర్లోకి వెళ్ళాను. ఏదో పార్టీ సిగ్నేచర్ని టేలీ చేసుకొని ఆ ఫైలును తిరిగి నాకిచ్చేసి "ఈ ఫైల్సుబాలూ పర్సనల్ కస్టడీలో ఉంటాయి. కీస్ వేసేసి మీ దగ్గర జాగ్రత్తపెట్టండి" అని అన్నారు మా ఎస్సేఎమ్ గారు.

నేను సెక్షన్‌కి వచ్చేసి బాలూ టేబుల్ సొరుగులో ఆ ఫైలుని పెట్టి తాళం వేస్తుంటే నాకెందుకో ఆ సొరుగుల్లో ఇంకా ఏమున్నాయో చూడాలనిపించి చూసాను... పై సొరుగులో, మధ్య సొరుగులో ఫైల్సు ఉన్నాయి అడుగు సొరుగు తీసి చూసాను.

అందులో ఏదో పుస్తకం ఉంది.

పైకి తీసాను. అంతలో అందులోంచి ఏదో జారిపడింది. ఏమిటా అని చూసాను.

అది ఫోటో ... ఎవరిదో అని తీసి చూసాను ... ఆ ఫోటోలో బాలూ ఉన్నాడు. అందంగా నవ్వుతూ ఉన్నాడు ... కానీ అతని ప్రక్కన 'ఆమె' ...

... సుశీల ...

నా ప్రక్కలో బాంబు పడ్డట్టయ్యింది. అంతలో నే మెదడు మొద్దుబారిపోయినట్లయ్యింది! కాళ్ళ క్రింద భూమి పగిలిపోయి నేను కూరుకు పోతున్నట్లనిపించింది!

కారణం ... ఒక్కసారిగా రెండు విషయాలు!

ఒకటి ... బాలూకి పెళ్ళయ్యింది! ఆ ఫోటోలో బాలూకి, సుశీలకి మెడలో దండలు, పెళ్ళిబొట్లు ఉన్నాయి ... వాటిని చూసి ఒక్కసారిగా నా ఆశల హర్మ్యాలు కూలిపోయాయి!

కానీ రెండో విషయం ... గుర్తొచ్చి నా మతిపోయింది!

ఇంక నేను ఆఫీసులో ఉండలేకపోయాను ... అప్పటికే లంచ్ టైము అవుతుండడం వల్ల మా సూపరింటెండెంటుకి హాఫ్ డేకి లీవ్ లెటర్ ఇచ్చి ఆ ఫోటోను ఆ పుస్తకంలో పెట్టేసి సొరుగులు తాళం వేసేసి ఆఫీస్‌లోంచి బయటపడ్డాను .. ఆటోను పిలిచి 'సిరిపురం' అని చెప్పి ఎక్కాను ...

ఆటో నడుస్తుంటే చల్లని గాలి రివ్వున వీస్తుంది ... అయినా ఆలోచనల్లో రగులుతున్న నా మెదడు వేడి తగ్గలేదు .. ఒక్కసారిగా నన్నావహించిన బాధ నా గుండెను క్రిందకు లాగేస్తున్నట్టు అన్పిస్తుంది

సుశీల ...

నేను హైదరాబాదులో చేస్తున్నప్పుడు నా ప్రక్క సీటే సుశీలది ... మా ఇద్దరికీ మంచి పరిచయం ఏర్పడింది ... మనసులు విప్పుకొని మాట్లాడుకొనే వాళ్లం ఇద్దరమూ!

ఒకసారి వాళ్ళింటికి వెళ్ళినప్పుడు ... ఎన్నాళ్ళ గానో అడగాలని ఉన్నా, అడిగితే సుశీల ఏమను కుంటుందో అని అడగకుండా ఉన్న ఆ విషయాన్ని అడగడం జరిగింది...

"ఆయన ఉన్నారు .. కానీ నా దగ్గర ఉండరు ..."

"ఎక్కడ ఉంటారు? ..."

"నేను విజయవాడలో చేసేటప్పుడు అక్కడ ఉండేవారు, మరిప్పుడు ఎక్కడున్నారో తెలీదు .."

"అదేమిటి?"

"ఏంత కథేమీ కాదు కానీ, అది నా తలరాత ... అయిదు సంవత్సరాల క్రితం నేను విజయవాడ బ్రాంచీలో చేసేదాన్ని ... మనకి రా మెటీరియల్ సప్లై చేసే జె అండ్ జెడ్ ఫర్మ్ లేదూ, అందులో చేసేవారాయన ... మా ఇద్దరికీ పెళ్ళయ్యింది అక్కడే! పెళ్ళయిన రెండు సంవత్సరాల్లో విడిపోయాం!"

సుశీల చెప్పడం ఆపి నా వైపు చూసింది ...

"ఎందుకు విడిపోయారు?" అని అడగాలన్న నా ఆతృత పసిగట్టిందేమో మళ్ళీ సుశీలే చెప్పడం మొదలుపెట్టింది ...


"... ఆయన పైకి కన్పించేటంత మంచివారు కాదు ... చెప్పినా ఆయన అలాంటివారని ఎవరూ నమ్మరు ... నన్ను ఎన్ని విధాలో బాధపెట్టేవారు ... దాన్ని బాధ అని అనడం కంటె నరకయాతన అనడం సమంజసంగా ఉంటుంది ... కొట్టడం, తిట్టడం అయితే అదో రకమయిన బాధ, కానీ అతను రాక్షసుడ్లా ప్రవర్తించేవారు ... పెళ్ళికాని పిల్లవు నీకెలా చెప్పడమో తెలియడంలేదు ... అతను నన్ను హింసించడంలో సిగరెట్లు కూడా వాడేవారు ... కానీ ఎప్పుడూ అలా ఉండేవారు కాదు, వారానికి రెండు మూడు రోజులు ..."

"అదేమిటి, శాడిజమా?" నాకు తెలియకుండానే నా పెదవులు కదిలాయి ...

"నేను అలాగే అనుకున్నాను. తర్వాత తెలిసింది అతను 'డ్రగ్ అడిక్ట్'అని!".

ఆ మాట విని నా గుండె జారిపోయింది ...

"... ఓపియమ్ రెగ్యులర్‌గా వాడేవారు. ఇంక హెరాయిన్ మార్ఫిన్ ఇవి కూడా వాడేవారు ... అవి దొరకనప్పుడు అతను రాక్షసుడ్ని మించిపోయేవారు ... జీతం అంతా వాటికే పోసేవారు... ఒకసారి బాబుని విసిరికొట్టేసారు ... క్రమ క్రమంగా అతనిపట్ల నాకు అసహ్యం పేరుకుపోయింది ... ప్రతిఘటించేను



కొన్నాళ్ళు. కానీ లాభం లేకపోయింది ... చివరికి నేనే అతనితో తెగతెంపులు చేసేసుకొని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను ..."

సుశీల చెప్పిన ఆ మాటలే నా చెవుల్లో గింగుర్లు పెట్టసాగాయి...

"దిగండమ్మా!" అని ఆటోడ్రైవరు అనడంతో ఈ లోకంలోకి వచ్చేను...

*   *   *

వారం రోజులు గడిచాక బాలూ వచ్చారు....

"మీ బావగారికి ఎలా ఉంది" అని అడిగాను.

"హి ఈజ్ ఆల్‌రైట్! స్టమక్ పెయిన్ వచ్చిందట. ఆపరేషన్ చేసారు...." అని చెప్పి ఆ తర్వాత అతని మామూలు ధోరణిలోనే హుందాగా మాట్లాడేరు.. . కానీ అతనిని చూస్తుంటే నాకు అదోలా ఉంది. గుండె సన్నగా వణుకుతుంది కూడా! పైకి ఇలా కన్పించే బాలూలో అంతటి రాక్షసు డున్నాడా? ఎంతో మంచివాడిలా కన్పించే ఇతను అంతటి భయంకరమైన వ్యసనానికి బానిసా?

బాలూ కన్పిస్తున్న ప్రతీసారీ నాకు సుశీతే గుర్తుకు వస్తుంది... ఆమె మాటలే మదిలో మెదులు తున్నాయి. నాలో ఏదో మార్పు కలిగి బాలూ మీది నా ప్రేమస్థానే అదోరకమైన భయంకరమైన భావం చోటు చేసుకుంది ..

అప్పుడప్పుడూ బాలూని దూరం నుండి పరిశీలిస్తున్నపుడు నాలో మళ్ళీ ఆలోచనలు మూరేవి. నిజంగా బాలూ డ్రగ్ అడిక్టేనా? ఆ ఫోటో చూసాకనే బాలూని అలా అనుకో గలుగు తున్నాను. గానీ నిజానికి బాలూ ప్రవర్తనని ఎంత నిశితంగా పరిశీలించినా అటువంటి జాడలు ఏమీ కన్పించడం లేదు. ఏమో? రెగ్యులర్‌గా డ్రగ్ తీసుకుంటున్నారేమో, అందుకే మామూలుగా ఉండ గలుగు తున్నారేమో!?

.... అలా నాలో ఎన్ని ఆలోచనలో!? ఒక్కోసారి ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళాక కూడా నా ఆలోచనలు బాలూ చుట్టూనే తిరిగేవి....

నిజానికిప్పుడు నాలో ఉన్నది.... గుండెలో నిండిన ప్రేమను హఠాత్తుగా తెలిసిన నిజం కలిగించిన భయం ఆవహించిన భావన.... గుండెల్లోంచి అది వరదై, వెల్లువై, ఉప్పెనై పొంగి పొరలడానికి పడే యాతన!

★   ★   ★   ★

ఆ రోజు పోస్టులో సెక్షన్ ఆఫీసర్ల ప్రామోషన్ లిస్ట్ వచ్చింది. రంగన్న సర్క్యులేట్ చేస్తూ నా దగ్గరికి కూడా తీసుకొచ్చాడు.

ఆ లిస్ట్‌లో సుశీల పేరు కూడా ఉంది. ఆమె పేరు చూసి నా కళ్ళు మెరిశాయి. ఆతృతగా ఆమెను ప్రామోషన్ మీద ఎక్కడ వేసారో చూసాను.

ఆమెను ఇక్కడికే వేసారు...! వెంటనే బాలూ సీటు వైపు చూసాను. ఆయన సీట్లో లేరు. ఏ సెక్షనుకో వెళ్ళుంటారు...

"అయ్యగారు లేరు, సంతకం...."

రంగన్న మాట పూర్తి కాకుండానే "ప్రమోషన్ లిస్టే కదా, ఫర్వాలేదులే తీసుకెళ్ళు..." అన్నాను... రంగన్న మిగతా వారిచేత సంతకాలు పెట్టించుకొని వెళ్ళిపోయాడు....

ఆ క్షణం నుండీ నేను సుశీల రాక కోసమే ఎదురు చూస్తున్నాను... కంగ్రాట్యులేషన్ చెప్తూ వైజాగ్ వచ్చేముందు ఉత్తరం వ్రాస్తే ఆ రోజు సెలవు పెట్టి స్టేషన్‌కి వస్తానని, ఇల్లు దొరికేవరకూ నా దగ్గరే ఉండాలని ఉత్తరం వ్రాసాను. అందులో బాలూ సంగతి మాత్రం ఏమీ వ్రాయలేదు.

సుశీలకు బాలూ ఈ బ్రాంచిలో చేస్తున్నాడని తెలియక పోవచ్చు. అసలు మా కంపెనీలో చేస్తున్నట్టు కూడా తెలియక పోవచ్చు. నాకిక్కడికి ట్రాన్స్‌ఫరయ్యాక సుశీలకు ఉత్తరాలు వ్రాసేదాన్ని.... సుశీల కూడా రిప్లై ఇచ్చేది కొన్నాళ్ళు. కానీ తర్వాత తర్వాత ఆమె నుండి ఉత్తరాలు బాగా తగ్గిపోయి కొన్నాళ్ళుగా ఆమె నుండి అసలు ఉత్తరాలు రాలేదు.... నేను కూడా నా పనిలో పడిపోయి ఆమెకు ఉత్తరాలు వ్రాయడం మానేసాను... బాలూని ఆమె భర్తగా గుర్తించిన తర్వాత ఆమెకు ఆ విషయం తెలియజేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన వచ్చింది గానీ ఎన్నో ఆలోచనలు నన్నా పనిని చేయనివ్వలేదు....

★   ★   ★   ★   ★

మర్నాడు పోస్టులో నాకో కవరు వచ్చింది. విప్పి చదివాను... అది "మాధవి" వ్రాసిన ఉత్తరం.... ఎవరో దగ్గర వాళ్ళబ్బాయి పెళ్ళికని ఇక్కడికి వస్తుందట....

మాధవికి నేనంటే ప్రాణం.... ఇద్దరం డిగ్రీవరకూ కలిసే చదువుకున్నాం, ఉద్యోగాల్లో పడి శారీరకంగా దూరం అయినా తరచుగా ఉత్తరాలు వ్రాసుకుంటుంటాం ఇప్పటికీ!

మాధవి వచ్చింది. లైఫ్ బోరుగా ఉంది, రిలీఫ్‌కోసం నాలుగురోజులు ఉంటాను అంది... చిన్ననాటి ముచ్చట్లు, అప్పటి తన ఉద్యోగ విశేషాలు, అందులో ఎన్నో అనుభవాలు చెప్పింది.

మాధవి చెప్పిన ఓ అనుభవం విన్న నాలో అంతులేని ఆనందం వెల్లివిరిసింది!

జీవితాలు అంటే ఇంతేనేమో!? అవి ఒకదానితో ఒకటి కలిసిపోయి, ఒకదానితో ఒకటి విడిపోయి అలా విడిపోతూ రకరకాల కథల్ని సృష్టిస్తాయేమో!

లేకపోతే ఏమిటి? నా జీవితంలో ప్రేమ పుట్టి దాన్ని వ్యక్తపరచబోయే సమయంలో రెండు ఘోరమైన విషయాలు తెలిసి అవి నా ప్రేమను చంపేసి, వాటిస్థానే కాస్త భయాన్ని, మరికాస్త ఆందోళనను కలిగించాయి. మళ్ళీ ఇప్పుడు మరో విషయం తెలిసి ఇన్నాళ్ళ నా భయాన్ని, ఆందోళనను దూరం చేసేసి నాకోసం కాకపోయినా నేనేదో చెయ్యాలని, అడుగు కాస్త ముందుకు వెయ్యాలని, మనిషిగా అది నా కర్తవ్యం అని అన్పిస్తుంది!

నాకంతా గజిబిజిగా ఉంది. చేతులు ముడుచుకు కూర్చోకుండా ఏదో చేయాలని, అడుగు ముందుకు వేయాలని అనిపిస్తున్నా ఏం చేయాలో, ఎలా చేయాలో మాత్రం తెలియడంలేదు.

అయినా నా దగ్గర అన్ని విషయాలూ ఉన్నాయి... ఎలా చేసినా, ఏం చేసినా అనుకున్నది చేయడానికి అవకాశం మాత్రం చాలా కన్పిస్తుంది!

రెండు రోజుల్లో సుశీల దగ్గర్నుండి కూడా ఉత్తరం వచ్చింది. తన ట్రాన్స్‌ఫర్ గురించి తెలియజేస్తూ తనకో ఇంటిని చూసిపెట్టమని తనే ఉత్తరం వ్రాద్దామని అనుకునేంతలో నేను వ్రాసిన ఉత్తరం అందిందట. తను రేపు వస్తుందట! అంటే రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం. మర్నాడు అంటే సోమవారం, ఆ రోజే సుశీల ఆఫీస్‌లో జాయినవుతుంది.

అంటే ఆదివారం రోజే అందరికీ అన్ని విషయాలూ తెలియాలి! అన్ని విధాలా ఆలోచించి అలాగే చేయాలని నిర్ణయించుకున్నాను.

మర్నాడు స్టేషనుకు వెళ్ళి సుశీలను, బాబుని రిసీవ్ చేసుకుని ఇంటికి తీసుకువెళ్ళాను. బాబువి **అన్నీ బాలూ పోలికలే! సుశీలకు అమ్మను మాధవిని** పరిచయం చేసాను. కానెవ్వరికీ ఆ విషయాన్ని మాత్రం చెప్పలేదు. అందరికీ అన్నీ ఒక్కసారిగా తెలియజేయాలని అన్పిస్తుంది.

నా మనసు అందుకు ఎంతో తొందరపడుతుంది.

మర్నాడు ఉదయమే అర్జంటు పనుందని చెప్పి నేను ఒక్కర్తినే ఇంటిదగ్గర్నుండి బయల్దేరాను. ఇప్పుడు నేను వెళ్తున్నది బాలూగారి ఇంటికి!

బస్సు దిగి ఇంటినంబరు వెతుక్కొని వెళ్ళాను. తలుపు వేసేసి వుంది. బజర్ నొక్కాను. మరుక్షణంలో తలుపు తెరచుకుంది.

నా వైపు చాలా ఆశ్చర్యంగా చూసి ఎంతో ఆనందంగా, ఆదరంగా ఆహ్వానించారు బాలూ. ఆయనిచ్చిన కాఫీ త్రాగేసి అతనిని కూడా కూర్చోమన్నాను.

"మీ అమ్మగారు......"

"అక్క దగ్గరే ఉంది. మీకు మా ఇల్లెలా తెలిసింది?"

"స్టాఫ్ అడ్రెస్ రిజిష్టర్లో చూశాను"

"నిన్న ఆఫీస్‌లో చెప్తే ప్లాన్ వేసిచ్చేవాడిని.

## "పోస్ట్‌మేన్"

ఉత్తరాలే కాదు
హృదయాలు మోసుకొస్తాడు
సంతోషమే కాదు
సంతాపాన్నీ చేరవేస్తాడు
కాగితాలలో
ఇంకిన కన్నీళ్ళూ తీసుకొస్తాడు
అదృష్ట
దురదృష్టాల
అదృశ్య రేఖ
పోస్ట్ మేన్
ఆనంద విషాదాల
పొలికేక పోస్ట్‌మేన్
(మా వీధి 'పోస్ట్‌మేన్'కి ప్రేమతో)

–ఎండ్లూరి సుధాకర్

లొకేట్ చెయ్యడం ఈజీ అయ్యేదిగా?"

"లొకేట్ చెయ్యడానికి నేనేమీ కష్టపడలేదు."

"ఇంతకీ సడన్‌గా ఇలా వచ్చారేమిటి?"

"కారణం ఉంది."

"కారణమా? ఏమిటది?" కుతూహలంగా ముందుకువంగి అడిగారాయన...

నాలో ఎన్నో మాటలున్నాయి మాట్లాడడానికి... అవి బయట పడడానికి పోటీ పడుతుంటే వాటిని కంట్రోల్ చేయడం నాకు కాస్త కష్టంగానే ఉంది... ఇక్కడకు రావాలన్న ఆలోచన వచ్చిన మొదటి క్షణం నుండీ ఎలా మాట్లాడాలో నని చాలాకాలుగా ప్రిపేర్ అయినా, తీరా ఇక్కడికి వచ్చాక నాకెలా మొదలుపెట్టాలో తెలియడంలేదు...

అయినా పెదవులు కదపడానికి ప్రయత్నించేను.

"గురుదక్షిణ ఇవ్వడానికి వచ్చాను."

"ఏమిస్తారు?" నవ్వుతూ అన్నారు.

"మీరు అడిగింది."

బాలూ ఏమీ మాట్లాడలేదు. టైమ్ వేస్టై పోతుందేమోనని అన్పిస్తుంది నాకు, అందుకే నేనే మళ్ళీ మాట్లాడడం మొదలుపెట్టేను.

"చాలా రోజులక్రితం గురుదక్షిణగా నేను మీకు ఏమివ్వాలో చెప్తానని అన్నారు. కానీ ఇంతవరకూ ఏమీ అడగలేదు. మరచిపోయారా?"

"లేదు గుర్తుంది."

"మరి ఇంత ఆలస్యం చేసారే? ఏమడగాలో ఇంకా తేల్చుకోలేదా?"

"అలా అన్నప్పుడే ఏమడగాలో నిర్ణయించుకున్నాను."

"మరి ఇంతవరకూ అడగలేదేం?"

"........"బాలూ ఏం మాట్లాడలేదు.

నా కెందుకో మా మధ్య సంభాషణ నేచురల్‌గా లేదనిపిస్తుంది. నేను మాట్లాడడం మొదలుపెట్టడమే బాగుండలేదనిపిస్తుంది.

ఒక్కక్షణం తర్వాత.... "ఆ విషయాన్ని వదిలేసి, మరింకేదయినా మాట్లాడండి" అన్నారు బాలూ...

"నేను వచ్చింది ఆ విషయం మాట్లాడ్డానికే"

"వై యూ ఆర్ వెరీ పర్టిక్యులర్ ఎబౌట్ దట్ మిస్ శిల్పా?"

"మీరేం అడగ దలచుకున్నారో తెలుసుకోవాలి"

"ఎందుకు?"

"ముందు చెప్పండి, ఆ తర్వాత ఎందుకో చెప్తాను...."

".... అది ఒక్కమాటే చెప్పడానికి.... కానీ దాని తర్వాత ఎన్నో చెప్పుకోవాలి నేను.... అవి చెప్పుకోవడం ఇష్టం లేకే నేను డ్రాప్ అయిపోయాను...."

"ఏమిటవి?"

"చెప్పేనుగా, ఇష్టం లేదని...."

"పోనీ మీరు అడగాలని అనుకున్నదేమిటో చెప్పండి...."

బాలూ నా వైపు ఒక్క క్షణం చూసి.... భారంగా నిట్టూర్చి.... "...శిల్పా! మీరు మరీ ఇంత ఇదిగా అడుగుతున్నారు కాబట్టి చెప్తాను. కానీ మీరు ఏమీ అనుకోగూడదు.... ఇప్పుడు నాకా అభిప్రాయం లేదు కాబట్టి, ఇంక ఆ తర్వాత ఎటువంటి ప్రశ్నలూ వేయనని మాటిస్తేనే చెప్తాను...."

"అలాగే.... నేనేమీ అనుకోను, ఇంకేమీ అడగను ... చెప్పండి...."

"నన్ను పెళ్ళిచేసుకుంటారా అని అడగాలనుకున్నాను... "

నేను ఆశ్చర్యపోయాను ఆ మాట విని. ..

".... సారీ, ఏమీ అనుకోకండి. . అదేమిటో మిమ్మల్ని చూసి అప్పుడలా అన్పించేది, నాకు తెలియకుండానే నా మనసు మిమ్మల్ని కోరుకొనేది...."

"అది గురుదక్షిణ అవుతుందా?"

"అప్పుడు నేనవేమీ ఆలోచించలేదు... "

"మరెందుకు ఆ విషయం నాకు చెప్పలేదు.. ?"

"...చెప్పానుగా, ఇంకే ప్రశ్నలూ వేయొద్దని!"

ఓ రెండు నిముషాలు నేనేమీ మాట్లాడలేదు...

"మీరెందుకు ఆ విషయం చెప్పలేదో నాకు తెలుసు..."

నేనన్న ఆ మాట విని నా కళ్ళల్లోకి చూసారు బాలూ ..

"మీకు ముందే పెళ్ళయ్యింది కాబట్టి నాతో ఆ విషయం చెప్పలేకపోయారు ..."

ఆ మాట విని బాలూ కళ్ళు ఆశ్చర్యంతో నిండ పోయాయి.... నా వైపు అలా చూస్తూ ఉండిపోయారు, కాసేపు....

". .. ఈ విషయం ఎవ్వరికీ తెలీదు మన ఆఫీస్‌లో.... మీ కెలా తెలిసింది?" నెమ్మదిగా అడిగారు ఆ తర్వాత. . అతని కంఠంలో వచ్చిన మార్పు చాలా విచిత్రంగా ఉంది...

"మీరు రాజమండ్రి వెళ్ళినప్పుడు మీ టేబుల్ సొరుగులో చూసాను మీ పెళ్ళి ఫోటో. కీస్ నా దగ్గరే ఉన్నాయి కదా?"

".... నాదో పిచ్చి జీవితం! కాలంలో నా కథ కలిసిపోయింది.... నేను కూడా దాన్ని పట్టించుకోవడం మరచిపోయాను.... ఆ ఫోటో అక్కడుందని కూడా నాకు తెలీదు.... జాబ్‌లో జాయినైన క్రొత్తలో ఆ ఫోటో అక్కడపెట్టి దాన్ని చూసుకుంటూ బాధపడేవాడ్ని.... ఇంక ఆ విషయం గురించి ఏమీ అడక్కండి...."

"వెళ్ళిపోయిన ఆమెను కలుసుకోడానికి మీరు ప్రయత్నిస్తే బాగుండేది...."

".... అనుకునేవాడ్ని.. . కానీ ఎందుకో వెళ్ళలేకపోయాను, అయినా ఆమె మనస్సు విరిగిపోయి ఉంటుంది, ఇంక అది అతుక్కోవడం కష్టం...."

చెప్తున్నవారల్లా మధ్యలో ఆపేసి నా వైపు అనుమానంగా చూస్తూ .. "మేం విడిపోయామని మీకెలా తెలుసు?" అని అడిగారు బాలూ. ..

"తెలుసు ... నాకు సుశీల తెలుసు .. హైదరాబాదు బ్రాంచిలో ఆమెది నా ప్రక్క సీటే!

"అంతే.. ."

"మీ కథంతా నాకు తెలుసు.... సుశీల అన్నీ చెప్పింది ..."

"నా గురించి కూడా.. .?"

"ఆఁ!"

"కానీ.... ఈ విషయం ఆమెకు ఇప్పటికీ తెలీదు... మీక్కూడా!"


"ఏమిటది?"

"నేను పూర్తిగా మారిపోయాను ... ఇప్పుడు నాలో ఆ బలహీనత లేదు... ఒక దేవత..." మధ్యలో నేనందుకొని అన్నాను..." అది కూడా నాకు తెలుసు ..."


"ఎలా?" ఆతృతగా అడిగారు బాలూ ...

"మాధవి.... అది నా స్నేహితురాలు... మీ ఇంటి ప్రక్క ఉన్న మాధవి మీ పరిస్థితి తెలుసుకొని తను స్టాఫ్ నర్స్‌గా చేస్తున్న హాస్పటల్లో "డి- అడిక్షన్" వార్డులో చేర్పించి ట్రీటుమెంట్ ఇప్పించింది.... మిమ్మల్ని మనిషిని చేసింది. . మీ విషయం తెలిసిన తర్వాత మీ గురించి ఇంకా నాలో అదే భావన ఉన్న సమయంలో వాళ్ళ కజిన్ పెళ్ళికని ఇక్కడకి వచ్చిన మాధవి తమ హాస్పటల్లో తన అనుభవాన్ని చెప్తూ మీ విషయం కూడా చెప్పింది.. . నాకు అనుమానం కలిగి మీ పేరు, పోలికలు అడిగాను... ".

"అవును .. ఆ దేవత నాకు మళ్ళీ జీవితాన్ని



# ఇ·వేమన·పద్యాలు




స్పర్శగాలి తగిలి సద్రూపకర్మంబు
దెలియు జేయునపుడు దేహమునకు
దేహ వాంచలకును తెగి తేరలేడయా
విశ్వదాభిరామ వినురవేమ

ప్రసాదించింది జె అండ్ జెడ్ కంపెనీలో చేఎండగానే మన కంపెనీకి అప్లై చేసాను నేను మామూలు మనిషయ్యే సరికి ఈ ఉద్యోగం వచ్చింది ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు తోడులేని నా జీవితం ఎడారమే అయినా మాదవి గారికి ఇచ్చిన మాట మేరకు ఆమె ప్రసాదించిన బ్రతుకును ఇలా గడుపుతున్నాను

బాలూ అలసిపోయినట్లుగా ఆగి మళ్ళీ మాట్లాడడం మొదలు పెట్టారు

ఆమె అర్థం చేసుకున్నంత కూడా సుశీల నన్ను అర్థం చేసుకోలేదు నా వ్యసనానికి విరుగుడు కలిగే మార్గాన్ని ఆలోచించ లేదు

## గరుదక్షిణ

ఉదరించుకుంది నన్ను వదిలి వెళ్ళి పోయింది అపకోర్స్ నా రాక్షసత్వాన్ని తట్టుకోలేక వాళ్ళ ఎందువుల మాటల్ని విని నాకు దూరం అయిపోయుండొచ్చు కానీ కాస్త ఆలోచించి, చదువుకున్న చదువిచ్చిన తెలివి తేటల్ని ఉపయోగించి ప్రయత్నించి నన్ను మనిషిని చేయలేక పోయింది ఇంతకీ మాదవిగారింకా ఉన్నారా మీతో పాటే తీసుకురాలేక పోయారా?

నా దగరే ఉంది ఇంకా ఉంటుంది లెండి గానీ అసలు మీకు ఈ అలవాటు ఎలా అయ్యింది?

స్నేహితులు సిగరెట్టు కూడా కాల్చని నా చేత గంజాయితో మొదలు పెట్టించారు నేను కూడా ఎమాత్రం ఆలోచించకుండా ఆ మత్తులో పడిపోయాను దిగజారి పోయాను పతనమై పోయాను అవిచ్చే అనుభూతిని వదులుకోలేని బలహీను డైపోయాను ఆ దేవత వల్ల తిరిగి మామూలు మనిషి నయ్యాను

మరి మీ అమ్మగారు

మాదవి గారు కాబట్టి నన్ను గమనించి నా వ్యసనాన్ని గుర్తు పట్టారు' కానీ అమ్మ అమాయకురాలు ఇలాంటి వేమీ తెలియవు అయినా అక్క చదువు కోసం పెళ్ళి కోసం ఎక్కువగా మా స్వంత ఊరు విజయనగరంలోనే ఉండేది ఒంటరివాడిని బాధ్యత లేమీ లేక అందరితో తిరిగి అలా పతనమై పోయాను ఇంక ఎముంది నాకు ఎవరున్నారు నాకు?

బాలూ బారంగా నిట్టూర్చారు

ప్రయత్నిస్తే మీకు భార్య కొడుకు కూడా దగ్గరవుతారు

ఆ నమ్మకం నాకు లేదు

కానీ అందుకు అవకాశం ఉంది ప్రయత్నించండి

లేదు శిల్పా' సుశీల ఇంక నా దగరకు రాగ

వస్తుంది మీరిప్పుడు మామూలు మనిషి కలుసుకొని అన్నీ ఆమెకు తెలియ జేస్తే ఆమె కాదనదు ఆమెకూ తోడు కావాలి మీ బాబు భవిష్యత్తు కోసమే ఆమె బ్రతుకుతున్నా ఆమె ఎందుకైతే మిమ్మల్ని విడనాడిందో ఆ లోపం మీకిప్పుడు లేదని తెలిస్తే ఆమె మిమ్మల్నెందుకు కాదంటుంది అసలు మీరెందుకు అలా ఆలోచించ లేదు?

ఒకసారి ఆ ఆలోచన వచ్చింది కానీ సుశీల ఇంక నా ముఖం చూడదన్న ఆలోచన ఆ ఆలోచనను చంపేసింది ఇప్పటికీ నాకు అనుమానమే శిల్పా సుశీల నాకు దగ రవ్వదని'

మీకా అనుమానం అక్కర లేదు ఈ రోజు సాయంత్రం మా ఇంటికి రండి గుండె నిండా ఆమె మీద ప్రేమను నింపుకొని రండి మాట్లాడండి అన్నీ చెప్పి దగ్గరకు తీసుకోండి ఆడదాని మనసు భర్త ప్రేమకు మార్పుకు కరిగిపోతుంది ఆ గుణమే ఆడదానికి లేకపోతే అసలు మానవజాతికి మనుగడే ఉండేది కాదు

శిల్పా' సుశీల

మీరు ఎస్వో ప్రమోషన్ లిస్టుని చూడలేదు సుశీలకు ప్రామోషన్ వచ్చింది మన ఆఫీస్‌లోనే పోస్టు చేసారు నిన్ననే వచ్చింది మా ఇంటికి అని చెప్పాను

విషయం విన్న బాలూ ఆనందానికి అవదులు లేవు'

బస్సెక్కి ఇంటికి వెళుతుంటే నా మనసెంతో తృప్తితో నిండిపోయింది నా కళ్ళకు సాయంత్రం మా ఇంట్లో సుశీల బాలూ ఏకమయ్యే దృశ్యం కన్పిస్తుంది' □